# చెట్టుకు ఆటో ఢీకొన్న ప్రమాదంలో వృద్ధుడు మృతి.. మరో ఇద్దరికి గాయాలు

తొలిసమయం, గూడూరు, జనవరి 19 :



గూడూరు మండలంలోని శ్రీ హనుమంతంగా గ్రామానికి చెందిన భూక్య దూద్య (75), తండ్రి దేవుల, ఎరువులు తీసుకురావడానికి గూడూరుకు వచ్చి తిరుగు ప్రయాణంలో ఉండగా రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గూడూరు నుండి ఇంటికి ఆటోలో ప్రయాణిస్తుండగా, శ్రీ హనుమంతంగా తండా గ్రామంలోని హనుమాన్ టెంపుల్ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న టేకు చెట్టును ఆటో ఢీకొట్టింది. ప్రమాదంలో ఆటో పల్టీ కొట్టడంతో ఆటోలో ఉన్న భూక్య దూద్యతో పాటు ఈసం పల్లవి మరియు యశ్వర్ధన్ లకు గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబు లెన్స్ ద్వారా గాయపడిన వారిని మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అం దించారు. అయితే చికిత్స పొందుతూ రాత్రి 7 గంటల ప్రాంతంలో భూక్య దూద్య మృతి చెంది నట్లు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు భూక్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గూడూరు పోలీస్ స్టేషన్ ఎస్సై బి. గిరిధర్ రెడ్డి తెలిపారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ మండల నాయకులు

తొలి సమయం, శ్రీరంగాపూర్, జనవరి 19 :



నిన్న రాత్రి మరణించినటువంటి కేశపాగ బుడ్డన్న (ఎస్సీ కాలనీకి) మృతదేహానికి మండల టిఆర్ఎస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. మృతుని పార్థివదేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ పార్టీ అన్ని విధాల సహకరిస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం బిఆర్ఎస్ ఉప సర్పంచ్ కళ్యాణికారి ఖాజా, మండల సోషల్ మీడియా కన్వీనర్ పర్వతాలు,, టిఆర్ఎస్ నాయకులు శటమోని సూరయ్య, సూర్యవంశం పాల రాజు , వార్డ్ మెంబర్లు పులగూరి కురుమయ్య, కేశపాక ఆంజనేయులు, భజన రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అస్తిత్వ పోరాటం ఓ నాటకం: ఎంఆర్ శ్రీనివాసరావు

**పోరాటం ఓ నాటకం: ఎంఆర్ శ్రీనివాసరావు**

**సికింద్రాబాద్ ను భక్షించిందెవరో ప్రజలకు తెలుసు**

**ప్రజా ప్రతినిధులుగా సేవకంటే, సంపాదించుకుందే ఎక్కువ**

**రాజకీయ పబ్బం కోసమే సికింద్రాబాద్ అస్తిత్వం అంటూ కపటాలు**

**గ్రేటర్ హైదరాబాద్ ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది**

**రేవంత్ రెడ్డి మాత్రమే ప్రభుత్వ లీజు ల్యాండ్ భూములపై సీఎం రేవంత్ రెడ్డి విచారణ చేపించాలి**

తొలిసమయం, సికింద్రాబాద్, జనవరి 19 :



సికింద్రాబాద్ అస్తిత్వం తొలగిస్తున్నారంటూ మాజీ మంత్రులు చేస్తున్న వ్యాఖ్యలపై ఎంఆర్ శ్రీనివాసరావు ఘాటుగా స్పందించారు. "అస్తిత్వం అంటే ఏమిటో కూడా తెలియకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయ ఉనికి కోసం నాటకాలు ఆడుతున్నారు" అంటూ ఆయన తీవ్ర విమర్శలు చేశారు. సికింద్రాబాద్ నగరం చరిత్ర, సంస్కృతి, ప్రజల జీవన విధానం మీద ఎలాంటి అవగాహన లేకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే అస్తిత్వం పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎంఆర్ శ్రీనివాసరావు మండిపడ్డారు. అస్తిత్వం తొలగిపోతుందంటూ భయపెట్టే ప్రయత్నం చేస్తున్నవారే గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు సికింద్రాబాద్ అభివృద్ధిని విస్మరించారు" అని ఆయన గుర్తు చేశారు.మాజీ మంత్రుల వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉండడంతోపాటు వాస్తవాలకు చాలా దూరంగా ఉన్నాయని, ప్రజల సమస్యలపై మాట్లాడే ధైర్యం లేక అస్తిత్వం అనే పదాన్ని ఆయుధంగా వాడుకుంటున్నారని మండిపడ్డారు. సికింద్రాబాద్ ప్రజలకు కావాల్సింది రాజకీయ డ్రామాలు కాదని, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి, పారదర్శక పాలన అని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిజంగా సికింద్రాబాద్ అస్తిత్వం గురించి ఆలోచిస్తే గత పాలనలో మీరు చేసిన బాధ్యతారాహిత్యానికి, నిర్లక్ష్యానికి సమాధానం చెప్పాలని కోరారు. కెసిఆర్, కేటీఆర్ ముందు మీ ఉనికిని కాపాడుకోవడం కోసం ప్రజలను మభ్యపెట్టే వ్యాఖ్యలు మానుకోవాలని మీ పాలనలో సికింద్రాబాద్ ఎంతో నష్టపోయిందని అభివృద్ధి అనే మాటకు చాలా దూరమైందని ఎంఆర్ శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ లో కోట్ల విలువచేసే లీజ్ ల్యాండ్ భూములు (ప్రభుత్వ భూములు) మీ హయాంలో కనుమరుగైనయని అప్పుడు గుర్తుకు రాలేదా అస్తిత్వం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన లో రాబోయే మున్సిపల్ ఎన్నికలలో గ్రేటర్ హైదరాబాద్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని గుర్తించి దానిని ఎలా తప్పించాలో అర్థం కాక ప్రజల సేవ మరిచిపోయి కేవలం సబ్జెక్టు లేని అస్తిత్వం అనే పదాన్ని పట్టుకొని రగడ చేయడాని ప్రజలు గమనిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారి ప్రభుత్వ లీజ్ ల్యాండ్ భూములపై విచారణ చేపిస్తే ఎవరు సికింద్రాబాద్ ను దోచుకున్నారో ప్రజలకు తెలుస్తుంది అన్నారు. సికింద్రాబాద్ ప్రజలు మాటలకే కాదు, పనులకు మాత్రమే విలువ ఇస్తారని అస్తిత్వం పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఎం ఆర్ హెచ్చరించారు.

# రేవంత్ రెడ్డి అహంకారి, అజ్ఞాని, అబద్ధాల కోరు

తొలి సమయం, వనపర్తి జనవరి 19 :



బిఆర్ఎస్ పార్టీని పతనం చేయడం రేవంత్ రెడ్డి కాదని, బిఆర్ఎస్ పార్టీతో పెట్టుకున్న మహామహులు మట్టికొట్టుకు పోయారు. జిల్లాల జోలికొస్తే అగ్గిరాజేస్తామన్నమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు విధ్వంసపాలన అన్నారు. .జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలసి పత్రికా సమావేశములో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. బిఆర్ఎస్ పార్టీ దిమ్మెలు కూల్చండని పిలుపునివ్వడం సంఘ విద్రోహ శక్తులు చేసే పని కాబట్టి వెంటనే కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం కు చట్టం తెలియకపోవచ్చు ఆయన ఇష్టం ఉన్నట్లు మాట్లాడితే నడవదు. ప్రతిపక్ష పార్టీ గద్దె లు కూల్చండి అనడం విద్వేషాలు రెచ్చగొట్టడమే..ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు నేరపూరితమైనవి.సీఎం రేవంత్ వి అహంకారపు మాటలు. సీఎం పదవీకి కళంకం తెచ్చే విధంగా మాట్లాడుతున్నారు. హామీల అమలు చేయమంటే ఓడగొట్టిన, నడుము ఇరగ్గొట్టిన అని మాట్లాడుతున్నాడు.దేశంలో అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అడ్రస్ లేదు.. రెండు మూడు సార్లు వరుసగా ఓడిపోయింది. సీఎం రేవంత్ కి మానసిక వైఖల్యం వచ్చిందేమో అని అనుమానం ఉంది. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ లో చేరిన అని చెప్పారు.పది మంది కాంగ్రెస్ లో చేరారనేది లోకమంతా తెలిసిన విషయమే..వారిని రాజీనామా చేయించి పోటీ చేయించండి.మీది అంత విధ్వంసమే..నిర్మాణమే లేదు. మేము కట్టిన వాటికి రిబ్బన్ లు కట్ చేస్తున్నారు. పదిహేను సంవత్సరాలలో కాంగ్రెస్ రెండోసారి గెలిచిన దాఖలాలు లేవు. రెండు జాతీయ పార్టీలను తట్టుకొని రెండు సార్లు గెలిచి, మూడోసారి 1.8శాతం ఓట్ల తేడాతో ఓడిపోయినం బీహార్ లో కాంగ్రెస్ ఆరు సీట్లు మీకు సిగ్గుచేటు..ముప్పై ఏండ్లలో కాంగ్రెస్, టీడీపీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కోసం పెట్టిన 2700 కోట్లు మాత్రమే. రెండున్నర ఏండ్ల కాలంలో మూడున్నర వేల కోట్లు ఖర్చు పెట్టి నీళ్ళు ఇచ్చినాం, 32000 కోట్ల విలువైన పనులు పాలమూరు రంగారెడ్డి పూర్తి చేసినం, 27000 కోట్లు బిల్లులు ఇచ్చినం.కాంగ్రెస్ ఐదువేల కోట్ల రూపాయల బిల్లులు మాత్రమే ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం పనులు మాత్రం చేయడం లేదు.టీడీపీ నాయకులకు పిలుపు ఇస్తున్నాడు మూర్ఖపు మాటలు.. అనాగరికమైన మాటలు.కాంగ్రెస్ కు వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ.తెలంగాణ ప్రజల పక్షాన నిలవలేదు కాబట్టే...ఇక్కడ కనుమరుగు అయింది.చారిత్రక పరిస్థితుల వల్ల టీడీపీ కనుమరుగైంది.నిన్న క్యాబినెట్ మీటింగ్ లో రైతు భరోసా గురించి మాట్లాడలేదు.యాసంగి స్టార్ట్ అయి నెల రోజులు అయింది.శాటిలైట్ సర్వే పేరుతో ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు..బోనస్ కొంతమందికి ఇచ్చి ఎగ్గొట్టారు. తెలంగాణ వ్యతిరేక మీడియా రేవంత్ రెడ్డి కి సపోర్ట్ గాఉంది. ప్రజలకు ఇది అర్థం అయినపుడు ఇవేవీ కాపాడలేవు.జిల్లాలు ఏర్పడి పదో సంవత్సరం నడుస్తుంది..పాలన ప్రజలకు చేరువైంది. ప్రజలు అలవాటు పడ్డారు.మన కలెక్టరేట్ లు ఉన్నట్లు రాష్ట్ర సచివాలయాలు కూడా లేవు.జిల్లాలు ఎట్లా తీసేస్తావ్ అని చిన్నా రెడ్డి మాట్లాడాలి కదా? సీఎం వనపర్తి పేరు పెట్టి మాట్లాడితే క్యాబినెట్ లో ఉండి మాట్లాడకపోతే ఎలా?పార్టీలకు అతీతంగా ప్రజలు ఆందోళన చేస్తారు..కూలగొట్టుడు ఎవడైనా చేస్తారు..కట్టడం నేర్చుకోవాలి.భవిష్యత్తు తెలంగాణ కోసం గొప్ప నిర్మాణాలు చేయడానికి నీకు విజన్ లేదు. ఎన్నికల్లో జిల్లాలు తీసేస్తా అని చెప్పినవ.ప్రభుత్వం నాలుకలు కోస్తారు జిల్లాల జోలికి వస్తే.మీ బుద్ధి లేని ఆలోచనలు విరమించుకోండి.ఇవేం మూర్ఖపు ఆలోచనలు...ప్రజల జీవితాలతో ఆడుకోవడమే...ఎవడు ఇచ్చిండు హక్కు.ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయి.ప్రజలు అర్థం చేసుకోవాలి...చాలా గంభీరమైన విషయం.మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే జిల్లాల రద్దుకు అధికారం ఇచ్చినట్లేనని ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలని అన్నారు.ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాజీ చైర్మన్లు బి.లక్ష్మయ్య,రమేష్ గౌడ్,కరుణశ్రీ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ జెడ్.పి.టి. సిలు రఘుపతిరెడ్డి,భీమన్న,మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్, జగదీశ్వర్ రెడ్డి,కురుమూర్తి యాదవ్,గంధం. పరంజ్యోతి,కె.మాణిక్యం,వేణుగోపాల్,గులాం ఖాదర్ ఖాన్,బొబ్బిలి ప్రేమ్ కుమార్,నాగమ్మ,జ్యోతి,సయ్యద్.జమీల్, ఇమ్రాన్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల .రాము, మంద. రాము, నందిమల్ల.సుబ్బు,అలీమ్, తదితరులు ఉన్నారు.

## బస్సు డిపోలో బస్సులో కొరత..

# బస్సులు లేక ప్రయాణికుల వేతన



తొలి సమయం, వనపర్తి. జనవరి 19 :

సరైనన్ని బస్సులు లేక డ్యూటీలు ఎప్పుడు వస్తావోనని డ్రైవర్లు, కండక్టర్లు పడిగాపులు. ఇది వనపర్తి బస్ డిపో పరిస్థితి. ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు,అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి.ఈరోజు ఉదయం నుండి పండగకు వచ్చి వెళ్తున్న వేలాది ప్రయాణికు లకు సరైన బస్సు సౌకర్యం కల్పించలేని స్థితిలో వనపర్తి బస్ డిపో ఉన్నందున ప్రయాణికులు అష్ట కష్టాలు పడుతూ, గంటలు గంటలుగా వేచి ఉండడం చూసి కొందరు ప్రయాణికులు అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుని సంప్రదించగా.వెంటనే డా సతీష్ యాదవ్ డి.ఎం తో మాట్లాడి ప్రయాణికుల అవస్థలు చెప్పడంతో సరి అయినన్ని బస్సులు లేవు అని , ఉన్న బస్సులు హైదరాబాద్ వెళ్లాలయని, అవి వచ్చిన తర్వాత పంపిస్తామని చెప్పడం జరిగింది. గట్టిగా డిమాండ్ చేయడంతో రిజర్వ్ గా ఉన్న రెండు బస్సులు పంపిస్తామని చెప్పడం జరిగింది. ఇంత పెద్ద వనపర్తి జిల్లాకు రాష్ట్రంలో రెండవ డిపోగా పేరుగాంచిన వనపర్తి డిపోకు బస్సులో కొరత ఉండడం ఎవరి పాపమని, ప్రజలు ఓట్లు వేస్తే గెలిచిన



పాలకులు ఆర్టీసీ డిపోలను పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారనీ. రాష్ట్రంలో నూతనంగా వచ్చాయంటున్న వెయ్యి ఎలక్ట్రికల్ బస్సులలో వనపర్తి జిల్లాకు ఎన్ని వచ్చాయో తెలుపాలని, బస్సులు రాకుంటే, అవి ఎందుకు రాలేదని ప్రశ్నించిన డా సతీష్ యాదవ్. ఇలాంటి ఇబ్బందులు మరొకసారి రాకూడదని జిల్లా కలెక్టర్ ని, స్థానిక ఎమ్మెల్యే ని, ఆర్.యం ని డిమాండ్ చేయడం జరుగుతుందనీ తెలిపారు.